‘ఆడుదాం ఆంధ్రా’తో క్రీడాకారులకు గుర్తింపు



రామకుప్పం : ఆడుదాం ఆంధ్రా ర్యాలీలో ఎమ్మెల్సీ భరత్



రొంపిచెర్ల : విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



బైరెడ్డిపల్లె : చెక్‌పోస్టు కూడలిలో మానవహారం

- క్రీడానైపుణ్యాల వెలికితీతకే పోటీలు
- అవగాహన ర్యాలీలో ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి మండల స్థాయి పోటీలు బుధవారం నుంచి నిర్వహించనున్నారని, వీటిని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు. ఈ పోటీలకు సంబంధించి మంగళవారం రామకుప్పంలో అవగాహన ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మాట్లాడారు. గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5 క్రీడాంశాల్లో సచివాలయాల పరిధిలో విజేతలుగా నిలిచిన 160 జట్లు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటాయని, జట్లు ఎక్కువగా ఉన్న దృష్ట్యా వారం పాటు ఈ పోటీలను నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ చెప్పారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ మురళీకృష్ణ, మండల యువత అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, తజ్‌ముల్ పాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: ఆడుదాం ఆంధ్రాపై మంగళవారం తుమ్మిశి ఐటీఐ వద్ద విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ వసుంధర, జెడ్పీటీసీ శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం కళాశాల ఆవరణలో మానవహారం నిర్వహించారు. స్పెషలాఫీసర్ హరినాథరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు.

సదుంలో..

సదుం: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలపై మంగళవారం సదుంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ఎంపీడీఓ వరప్రసాద్ మాట్లాడారు. ఎంఈఓ శ్రీరాములు, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, ఏపీఓ శివశంకర, హౌసింగ్ ఏఈ అరుల్ పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలపై మంగళవారం పులిచెర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పులిచెర్ల హైస్కూల్లో బుధవారం మండల స్థాయి వాలీబాల్ ఆటలతో ఈ పోటీలు ప్రారంభం అవుతాయని ఎంపీడీఓ రాజశేఖర్ బాబు తెలిపారు. ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, సర్పంచ్ రాణెమ్మ, ఏపీఓ షౌకత్‌అలీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ‘ఆడుదాం ఆంధ్రా’ మండల క్రీడా పోటీలపై ఎంపీడీఓ రాజేంద్ర విద్యార్థులతో కలసి రొంపిచెర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధ, గురువారాల్లో పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు బుధవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ అబ్దుల్ రహీమ్ తెలిపారు. మంగళవారం పలమనేరు–పుంగనూరు రహదారిపై సచివాలయ సిబ్బందితో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. 10, 11న స్థానిక ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, బ్యాడ్మింటన్ పోటీలు, 19న పెద్దపంజాణి, చలమంగళం, రాజుపల్లె, రాయలపేటలో క్రికెట్ లీగ్ పోటీలు, 20న రాయలపేటలో క్రికెట్ సెమీస్, ఫైనల్స్ పోటీలు నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. మండల ప్రత్యేకాధికారి రవికుమార్, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ చిన్న రెడ్డెమ్మ, పీఎస్‌లు సుబ్రమణ్యం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండల స్థాయిలో బుధవారం నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలపై మంగళవారం ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ఆధ్వర్యంలో చెక్‌పోస్టు కూడలిలో మానవహారం, పురవీధులల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: పట్టణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలపై మంగళవారం అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం నిర్వహించనున్న మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ యువరాజు కోరారు. వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, బాలగురునాథ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ షామీర్, మండల మహిళాధ్యక్షురాలు శశికళ, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్,ఈఓ యాదవపతి, ఏపీఓ అశోక్, నాయకులు కుమార్‌రాజా, పూలనాగ, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



శాంతిపురం: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, టీచర్లు

క్రీడా పోటీలపై అవగాహన ర్యాలీ

పుంగనూరు: పట్టణంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డితో కలసి ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ఆడుదాంఆంధ్రా క్రీడలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సచివాలయ పరిధిలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, పోటీలలో గెలుపొందిన వారికి మండల స్థాయి పోటీలు ఏతూరు గ్రామ మైదానంలో రెండ్రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఎంపీడీఓ నారాయణ, ఐకేపీ మండల కో–ఆర్డినేటర్ రవి, ఏపీఓ శ్రీనివాసులు, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న భాస్కర్‌రెడ్డి, అలీమ్‌బాషా



పులిచెర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



పెద్దపంజాణి: ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ అబ్దుల్ రహీమ్



వి.కోట: మానవహారం నిర్వహిస్తున్న ఎంపీపీ, అధికారులు



సదుం: ర్యాలీ చేస్తున్న అధికారులు

క్లుప్తంగా

250 కిలోమీటర్లు వెళ్లి పింఛను ఇచ్చాడు



బెంగళూరులో రత్నమ్మకు పెన్షన్‌ను అందజేస్తున్న వలంటీర్ శ్రీనివాసులు

చౌడేపల్లె: అనారోగ్యానికి గురై కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గడ్డంవారిపల్లె పంచాయతీ తెల్లనీళ్లపల్లెకు చెందిన ఎస్.రత్నమ్మకు వలంటీర్ శ్రీనివాసులు పింఛను అందజేశారు. మంగళవారం సచివాలయ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డితో కలిసి, 250 కిలోమీటర్లు ప్రయాణం చేసి, రూ.3వేల పెన్షన్ ఆమెకు ఇచ్చాడు. వలంటీర్‌కు, ప్రభుత్వానికి రత్నమ్మ కృతజ్ఞతలు తెలిపింది.

గ్యాస్ సిలిండర్‌లో మంటలు

పుంగనూరు: గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు రేగిన సంఘటన మంగళవారం సాయంత్రం పట్టణంలోని తాటిమాకులపాళ్యంలో చోటుచేసుకుంది. వివరాలు..స్థానికుడు వాసుదేవరెడ్డి ఇంట అతడి భార్య మీనాకుమారి వంట గదిలో పనులు చేస్తుండగా హఠాత్తుగా గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి. వెంటనే ఫైర్ సిబ్బందికి తెలియజేయడంతో వారు వచ్చి మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని చిన్నచిన్న వస్తువులు కాలిపోయినట్లు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. ఫైర్ సిబ్బంది సురేష్‌బాబు, రాజశేఖర్, ఇమ్మాన్యుయల్, మోహన్‌బాబు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సర్పంచ్ మృతి



మధుబాల (ఫైల్)

కుప్పం రూరల్: కుప్పం మండలం అడవిబూదుగూరు వైఎస్సార్ సీపీ సర్పంచ్ మధుబాల (28) మంగళవారం రాత్రి మరణించారు. కొంత కాలంగా థైరాయిడ్‌తో బాధపడుతున్న ఆమె పీఈఎస్ మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతూ మరణించింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. మధుబాల హఠాన్మరణంపై ఎమ్మెల్సీ భరత్, మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ ఏడీఎస్ శరవణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించండి

చౌడేపల్లె: పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని రాబోవు ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని ఎంపీపీ రామమూర్తి , జెడ్పీటీసీ సభ్యుడు దామోదర రాజు కోరారు. మంగళవారం మండలంలోని పుదిపట్ల, లద్దిగం, కాటిపేరి గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. మహిళా సాధికారత కోసం జగనన్న ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలుచేసి ఆర్థికంగా తోడ్పాటునిచ్చిందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సర్పంచులు హారతి, సరితారెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ సమీక్ష

శాంతిపురం: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం బుధవారం పంచాయతీల వారీగా సమీక్షిస్తున్న ఆ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి చౌడంపల్లె హార్టికల్చర్ హబ్‌లో ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డెప్ప, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేష్‌కుమార్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు మొగసాల రెడ్డెప్ప ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షుడు, బూత్–సచివాలయ కన్వీనర్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

రైతులకు యూరియా పంపిణీ



యూరియా పంపిణీ చేస్తున్న జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి

పెద్దపంజాణి: మండలంలోని రాజుపల్లె ఆర్‌బీకేలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వంలో ఎరువుల కోసం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయాల వద్ద రోజుల తరబడి ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని, సకాలంలో ఎరువులు అందక ప్రైవేటు డీలర్ల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన దురవస్థ కలిగేదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాక ఈ ఇబ్బందులన్నీ తొలగిపోయాయని, సకాలంలో రైతులు ఎరువులు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు క్రిష్టప్ప, ఆర్‌బీకే ఇన్‌చార్జ్ బాలాజి, రైతులు పాల్గొన్నారు.

యామగానిపల్లెలో 283 మందికి వైద్య పరీక్షలు



గుడుపల్లె: మందులు, మాత్రల కిట్లను పంపిణీ

గుడుపల్లె: మండలంలోని యామగానిపల్లెలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో 283 మందికి వైద్య పరీక్షలు చేసి, మందుల కిట్లను పంపిణీ చేశారు. అలాగే 76 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందజేశారు. శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు క్రిష్ణమూర్తి ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేకాధికారి హనుమంతునాయక్, ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, సర్పంచులు శ్రీనివాసులు, భాస్కర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ పురుషోత్తం రెడ్డి

రొంపిచెర్ల: మండలంలోని బొమ్మయ్యగారిపల్లె వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 341 మందికి చికిత్స చేసినట్టు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. అలాగే 36 మందికి కళ్లద్దాల కోసం ఎంపిక చేయడమే కాకుండా ఇద్దరు రోగులను ఇతర ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు చెప్పారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, డాక్టర్లు వినయ్‌కుమార్, సోమేశ్వరి, భార్గవి, వైఎస్సార్ సీపీ నాయకులు కోటా వెంకటరమణ, విజయ భాస్కర్ రెడ్డి, సైఫుల్లాఖాన్, ఎంఎల్‌హెచ్‌పీలు గీతాశ్రీ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు గాయత్రి, సుమిత్ర, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వి.కోటలో..



వి.కోటలో..

వి.కోట: మండలంలోని వి.కోట గ్రామ సచివాలయం–1 పరిధిలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ యువరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, ఏపీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, డాక్టర్ రాజేష్ నాయక్, నాయకులు షామీర్, పూలనాగ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సేవ చేసే భాగ్యం కల్పించరూ!

కుప్పం రూరల్: కుప్పం ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ కోరారు. మంగళవారం ఆమె వి.మిట్టపల్లెలో పంచాయతీలో ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలకు పసుపు, కుంకు, చీర, గాజులు అందజేసి మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఎవరు ఉన్నా, ఓటు వేసి గెలిపించాలని కోరారు. తమ కుటుంబం కుప్పంలో నివాసం ఉండడమే కాకుండా ప్రజలకు తన భర్త ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారని, దీనిని గుర్తెరిగి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని అభ్యర్థించారు. స్థానిక నాయకులు షౌకత్, కోడెప్ప, ఉన్నారు.



మహిళలకు చీరలు అందజేస్తున్న దుర్గ

ఆ చిరుత వీడియో నకిలీ

డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి స్పష్టం


చిత్తూరు కార్పొరేషన్: తవణంపల్లె మండలంలో చిరుత సంచారం అని వస్తోన్న వీడియో నకిలీదని డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి మంగళవారం స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్న వీడియో స్థానికంగా తీసింది కాదని, దీనిపై గ్రామస్తులు ఆందోళన చెందవద్దన్నారు. ఎఫ్‌ఆర్వో బాలకృష్ణారెడ్డి బృందం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పరిశీలిస్తున్నారన్నారు. ఇంత వరకు ఎలాంటి పులి అడుగుల జాడలు కనపడలేదని తెలియజేశారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



గంగవరం: మండలంలోని పత్తికొండ పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. బైరెడ్డిపల్లె మహతి ఫౌండేషన్ సహకారంతో కుప్పం పీఈఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, గుండె, మూత్రకోశ సంబంధిత వ్యాధి సమస్యలు ఉన్న 252మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మరి కొందరిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద కుప్పం పీఈఎస్‌లో ఉచితంగా శస్త్రచికిత్సలకు రెఫర్ చేసినట్టు వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి తెలిపారు. శిబిరంలో పీఈఎస్ వైద్య నిపుణుల బృందం, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం పంపిణీ



సంధ్యకు నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, లక్ష్మణ్‌రాజు

పుంగనూరు: పట్టణంలోని కొత్తపేటకు చెందిన సంధ్యకు వైఎస్సార్ బీమా కింద లక్ష రూపాయలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వైఎస్సార్ సీపీ నాయకుడు లక్ష్మణరాజు అందజేశారు. సంధ్య భర్త కరుణాకర్ కొంత కాలం క్రితం మరణించారు. ఈ నేపథ్యంలో బీమా సొమ్మును అందజేశారు.

హుండీ ఆదాయం రూ.5.71లక్షలు



కుప్పం: పట్టణంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవాలయంలో మంగళవారం నిర్వహించిన హుండీ ఆదాయం లెక్కింపులో ఆరునెలలకు సంబంధించి రూ 5.71 లక్షల ఆదాయం లభించిందని చైర్మన్ మంజునాథ్ తెలిపారు. నగదుతోపాటు 17 గ్రాముల బంగారు, 90 గ్రాములు వెండి ఆభరణాలు హుండీ ద్వారా భక్తులు అమ్మవారికి సమర్పించారని ఆయన చెప్పారు.

ఉత్సాహంగా మైలేరు పండుగ

బైరెడ్డిపల్లె: మండలంలోని గంగారపూర్‌లో మంగళవారం మైలేరు పండుగ ప్రశాంతంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో ఈ పండుగను నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి పశువులను పెద్దసంఖ్యలో తీసుకొచ్చి పరుగుపందెంలో వదిలి పెట్టారు. పరుగులు తీస్తున్న కోడెగిత్తలను నిలువరించేందుకు యువత పోటీ పడ్డారు. విజేతలుగా నిలిచిన పశువులకు సంబంధించి వాటి యజమానులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.



గంగారపూర్‌లో పరుగులు తీస్తున్న కోడెగిత్త

సదుంలో ‘వికసిత్ భారత్ సంకల్పయాత్ర’

సదుం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి సంయుక్తంగా కృషి చేస్తున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలు, రైతులు, మహిళల కోసం ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వీడియోలను ప్రత్యేక వాహనంలో ప్రదర్శించారు. ఎంపీడీఓ వరప్రసాద్, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, కార్యదర్శి హసీనా, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, ఎంఈఓ శ్రీరాములు, డాక్టర్ చరణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఎల్లప్ప

ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

- సమష్టి కృషి చేయాలని ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పిలుపు

రామకుప్పం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆకందగానిపల్లెలో మంగళవారం వైఎస్సార్ సీపీ మండలస్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు చేకూరిన లబ్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వాటిపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ కమిటీలను సమన్వయం చేసుకుని ఇన్‌చార్జ్‌లు ఆయా బూత్‌లలో మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు ఇచ్చే అబద్ధపు హామీలను ప్రజల్లో ఎండగట్టాలని, సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన,పారిశ్రామికాభివృద్ధి తదితర అంశాలతోపాటు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పొదుపు సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహించిన విషయాలను చాటిచెప్పాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, బైరెడ్డిపల్లె ఎంపీపీ రెడ్డెప్ప, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయక్, మాజీ ఎంపీపీ ఆరేళ్ల జయప్ప, మండల కో–ఆప్షన్ సభ్యుడు బరకతుల్లా, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణప్పగౌడు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.